www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 23 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

నీటి సమస్య పరిష్కరించండి



2

# వెంకటాపురంలో..

# క్షుద్రపూజల కలకలం..





**పరకాల, మార్చి 22 (నినాదం న్యూస్):** పరకాల మండలం వెంకటాపురం గ్రామంలో ఇనుగాల రమేష్ అనే వ్యక్తి కొత్త ఇల్లును నిర్మించుకుంటున్నాడు. రోజులాగా పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చేసరికి తన ఇంటి ముందు గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి క్షుద్ర పూజలు చేసి. ఇంటి ముందు దర్వాజా ఎదురుగా కొత్త చాట, ఒక కుండ, స్మశానం లో ఉన్న బొక్కలు, ఇనుప మొలలు, పసుపు, కుంకుమ పేర్చి వదిలిపెట్టిన ఆనవాళ్లు చూసి రమేష్ కుటుంబం, స్థానికులు సైతం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై కక్ష సాధింపుతో గ్రామంలో కొందరు క్షుద్ర పూజలు చేసి మా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా చేస్తున్నారని నూతన ఇల్లు పూర్తికాకముందే క్షుద్ర పూజలు చేసి మమ్మల్ని మనోవేదనకు గురి చేస్తున్నారని ఈ ఘటనకు పాల్పడిన వారిని శిక్షించాలని పోలీసు వారిని రమేష్ వేడుకుంటున్నారు.

# ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




**పరకాల, మార్చి 22 (నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం హనుమకొండజిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ నడికుడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ను అకస్మాత్తుగా సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎన్నికల నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని ప్రతి వాహనాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవిన్యూ డివిజనల్ అధికారి నారాయణ. నడికుడ తహసీల్దార్ నాగరాజు. పరకాల తహసిల్దార్ ఏవి భాస్కర్. నడికుడ ఎంపీడీవో శ్రీనివాస్. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమానాయక్. పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా చెక్‌పోస్టులు

దొంగలమర్రి, రాయపట్నం చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ వినోద్ కుమార్

2



## 90% వడ్డీ మాఫీని

# సద్వినియోగం చేస్తున్న ఆర్టీసీ సంస్థ

- ఓటీఎస్ స్కీం కింద 86 లక్షల, 7 వేల 972 రూపాయల బకాయి నగరపాలక సంస్థకు చెల్లింపు
- ఆర్టీసీ సంస్థ ద్వారా చెక్కు రూపంలో ఆస్తి పన్ను స్వీకరించిన కమిషనర్ బోనగిరి శ్రీనివాస్

**కరీంనగర్, మార్చి 22(నినాదం న్యూస్):** ఆస్తి పన్నుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 90% వడ్డీ మాఫీ అవకాశాన్ని కరీంనగర్ నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ తెలిపారు. ఆస్తి పన్నుల వసూలు కార్యక్రమంలో భాగంగా కరీంనగర్లో శుక్రవారం రోజు నగరపాలక సంస్థ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ రెవెన్యూ విభాగం చెందిన అధికారులతో కలిసి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సంప్రదించారు. గత కొద్ది సంవత్సరాలుగా నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకాయి విషయం లో ఆర్టీసీ అధికారులను కలిసి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఓటీ ఎస్ స్కీం వివరాలను అధికారులకు క్షుణ్ణంగా వివరించారు. 90 శాతం వడ్డీ మాఫీతో ఆర్టీసీ వర్క్ షాప్ ఆస్తిపంను బకాయిని చెల్లించి స్కీమును సద్వినియోగం చేసుకోవాలని అధికారులను కోరారు. దీంతో ఆర్టీసీ సంస్థ నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన 86 లక్షల 7 వేల 972 రూపాయల ఆస్తి పన్ను బకాయిని నగదును చెక్కు రూపంలో అధికారులు నగరపాలక సంస్థ కమిషనర్ భువనగిరి శ్రీనివాస్ కు అందజేశారు. ఓటిఎస్ స్కీం కింద ఒకేసారి ఆస్తి పన్ను చెల్లించిన ఆర్టీసీ సంస్థ అధికారులకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 31వ తేదీ వరకు అవకాశం కల్పించిన ఆస్తి పన్నులో 90% వడ్డీ మాఫీ స్కీంను నగరంలోని వివిధ సంస్థలు, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖలు మరియు ప్రైవేటు సంస్థలతో పాటు నగర ప్రజలు మీయొక్క ఆస్తి పన్ను బకాయిలను గడువులోగా చెల్లించి నగరపాలక సంస్థకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ స్వరూప రాణీ, ఆర్ఓ ఆంజనేయులు, బిల్ కలెక్టర్లు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



## నీటి సమస్య పరిష్కరించండి

● ఎంపీడీవో జ్యోతిలక్ష్మి

**కొండాపూర్, మార్చ్ 22 (నినాదం న్యూస్):** మండలంలోని అన్ని గ్రామాలలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారిని జ్యోతిలక్ష్మి అధికారులకు సూచించారు. శుక్రవారం కొండాపూర్ మండలం లోని అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీ లతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. వేసవి లో మండలం లోని అన్ని గ్రామాలలో నీటి సమస్య రాకుండా చూడలని అలాగే ఎంసీసీ ఎలక్షన్ కోడ్ ఎక్కడ ఉల్లాగించకుండా చూడాలని చెప్పడం జరిగింది. అలాగే అన్ని పంచాయతీ లలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం బంజారా కూలీలను ప్రతి గ్రామ పంచాయతీలో 100 మందికి తగ్గకుండా ఉండేలా చూడాలని నర్సరీ లలో 100% మొక్కలు సర్వివల్ ఉండేలా చూడాలని ..పారిశుధ్యం నిర్వహణ ప్రతిరోజు... చేయాలని గ్రామం మండలంలోని గ్రామపంచాయతీ సెక్రటరీలకు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతిలక్ష్మి, సూచనలు ఇచ్చారు.

## భీమదేవరపల్లి బిఆర్ఎస్ నూతన మండల అధ్యక్షుల నియామకం



**భీమదేవరపల్లి మార్చి 22 (నినాదం న్యూస్)**
హుస్నాబాద్ నియోజకవర్గం లోని బీమదేవరపల్లి మండల భారత రాష్ట్ర సమితి బి. ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గా ఎంపీటీసీల.ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్ నియమించినట్లు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్‌కుమార్ రానున్న కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తానని సురేందర్ తెలిపారు.

## ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు



**కోదాడ,మార్చి 22 (నినాదం న్యూస్):** ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని మాజీ కౌన్సిలర్ షేక్ నయీమ్ లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని మటన్ మార్కెట్ బజార్లో షేక్ జానీమియా జ్ఞాపకార్థం ఆయన కుమారులు రహమత్ అలీ, అజ్మత్ అలీ లు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును వారు ప్రారంభించి మాట్లాడారు. . ఈ కార్యక్రమంలో పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖదీర్, ఫయాజ్, బాజాన్, అబ్బు,ముస్తఫా ,తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా చెక్ పోస్టులు

● దొంగలమర్రి, రాయపట్నం చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ వినోద్ కుమార్



**జగిత్యాల, మార్చి 22(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లాలోని సరిహద్దు కొడిమ్యాల, ధర్మపురి పోలీస్ స్టేషన్ల పరిధిలోని దొంగలమర్రి, రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు ఎస్పీ వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టులను పకడ్బందీగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా లోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్ట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.

# సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్

● ఎమ్మెల్యే బిఎల్ఆర్
● అబ్దుల్లా ఆధ్వర్యంలో మస్జీద్ -ఏ- సరాయే మీర్ఆలంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు
● ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు సన్మానం



**మిర్యాలగూడ మార్చి 22 (నినాదం న్యూస్):** సోదర భావానికి ప్రతిక రంజాన్ ఇఫ్తార్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం సాయంత్రం 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అబ్దుల్లా ఆధ్వర్యంలో "మస్జీద్ -ఏ- సరాయే మీర్ఆలం"(పెద్ద మజీద్) లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు అబ్దుల్లా నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీనా కళాశాల అధ్యక్షులు మహిమద్ అలీ, మౌలానా మగ్దుం, అహ్మద్ చావుష్, అక్బర్, కరిముల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి చిలుకూరి బాలు, యూత్ అధ్యక్షులు అజారుద్దీన్, జమ్మియతుల్ అవాం అధ్యక్షులు సమీ ఖాద్రి, కౌన్సిలర్లు జానీ, సలీం, దేశిడి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, సీనియర్ జర్నలిస్టులో ఖాజహమీదుద్దీన్ అస్లం, రఫీ, తోపాటు నాహీద్, జహంగీర్ అలీ, ముజీబ్, ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కేసు

● ఎస్సై రాజారాం



**కారేపల్లి,మార్చి 22 (నినాదం న్యూస్):** నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కేసు నమోదు చేస్తామని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం అన్నారు. శుక్రవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఎస్సై ఆధ్వర్యలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ట్రాఫిక్ నింబధనలు తప్పించుకోవటానికి వాహనం నెంబర్ ప్లేట్ లేకుండా కొందరు, అస్పష్ట నెంబర్ ప్లేట్ మరి కొందరు వాహనాలను నడుపుతున్నారన్నారు. వివిధ నేరాలకు పాల్పడే వారు సైతం నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని తెలిపారు. వారికి చెక్ పెట్టేందుకు వాహనాల తనిఖీ చేస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ వేయని వాహనదారులపై 420/ 511 సెక్షన్ల తో పాటు ఎంతం చట్టం క్రింద కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా డ్రింక్ చేసి డ్రైవింగ్ చేస్తే ప్రమాదకరమని తెలియజేశారు.

## ఏఎస్ఐ కిషన్ అంత్యక్రియల్లో పాల్గొన్న అడిషనల్ డిసిపి అనోక్ జైన్



**కరీంనగర్, మార్చి 22 (నినాదం న్యూస్ )** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న మార్కొండ కిషన్ బుధవారం నాడు గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. కాగా అంత్యక్రియల నిమిత్తం వారి స్వగ్రామమైన తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లికి భౌతికకాయాన్ని తరలించి, శుక్రవారం నాడు జరిపారు. ఈ అంత్యక్రియల్లో అడిషనల్ డీసీపీ ఏఆర్ అనోక్ జైన్ పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ వెల్ఫేర్ శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యాసంగి పంటల సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

- డీడీఏ చత్రునాయక్, ఏవో గుర్రం రజిత



**జమ్మికుంట మార్చి 22:(నినాదం న్యూస్):** యాసంగి పంటల సాగులో రైతులు నాణ్యమైన యాజమాన్య పద్ధతులు పాటించాలని కరీంనగర్ డిడిఏ ఈటిసి చత్రు నాయక్ ఇల్లందకుంట వ్యవసాయ అధికారిని గుర్రం రజిత అన్నారు. ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని రైతువేదికలో శుక్రవారం రోజున వరి మొక్కజొన్న పంటలలో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో కరీంనగర్ డిడిఏ ఈటిసి చత్రు నాయక్, ఏవో గుర్రం రజిత మాట్లాడుతూ వరిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు అవగాహన కల్పించారు.అగ్గి తెగులు నివారణకు పైరుపై తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ట్రైసైక్లోజోల్ 0.6గ్రా, మాన్కో జెబ్ 2.5 గ్రా, ఐసోపోతయోబేన్ – 1.5 గ్రా లేదా కానుగమైసిన్ 2.5 ఎం ఎల్ నీటిలో కలుపు కొని తెగులు ఉధృతిని బట్టి 10 నుండి 15 రోజుల వ్యవధిలో రెండు ఫార్లు పిచికారి చేసుకోవాలనీ తెలిపారు. అదే విధంగా పాముపొడ తెగులు గమనించి నట్లయితే హెక్సికొనజోల్ 2 %ఎశ్రీ% లేదా వాలిడా మైసిన్ 2 %ఎశ్రీ% లేదా ప్రాపికొనజోల్ 1 %ఎశ్రీ% లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో 15 రోజులకు ఒకసారి రెండు పర్యాయాలు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలన్నారు. కాండం కుళ్ళు తెగులు గమనించినట్లయితే హెక్సాకోనజోల్ 2 %ఎశ్రీ%. లేదా వాలిడామైసిన్ 2 %ఎశ్రీ% లేదా కార్బ%శీ%డిజమ్ 1 %స్త్రీ% . 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిలకలు పైనుండి క్రిందకు తడిచేలా మందును పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏం మమత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**కేసముద్రం, మార్చి 22, (నినాదం న్యూస్):** కేసముద్రం మండలంములోని బెరువాడ ఉమ్మడి పంచాయతీ పరిధికి చెందినటువంటి బానోత్ రమేష్ నిన్న అకాల మరణం చెందారు, అట్టి విషయాన్ని తెలుసుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే బెరువాడ గ్రామానికి చెందిన ఓ రైతు తన బావిలో నీరు అడుగంటడంతో పంటకు నీరు అందించాలని క్రేన్ సహాయంతో బావిలో పూడిక తీయిస్తున్నాడు పూడిక తీయడానికి అదే గ్రామానికి చెందిన భానోత్ రమేష్ కూలికి వచ్చాడు బావిలో ఉన్న విద్యుత్ మోటార్ ఆన్ కాకపోవడంతో రమేష్ ఆ మోటర్కు మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవ శాత్తు కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

వారి యొక్క కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందని వారికి అండగా నిలబడతానని అలాగే పార్టీ కోసం ఎంతో కష్టపడిన వ్యక్తి ఈరోజు మన ముందు లేకపోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే చింతించారు ఈ కార్యక్రమానికి మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారి వెంకన్న, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, గ్రామ నాయకులు అలాగే మండల నాయకులు యుత్ నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ, నర్సక్కపల్లి గ్రామాలలో నేడు విద్యుత్‌కు అంతరాయం

**పరకాల మార్చి 22 (నినాదం న్యూస్) :** నడికూడ మండల కేంద్రం లో మరియు మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో శనివారం 4 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 11కేవి కరెంటు లైన్ ఆనుకుని ఉన్న చెట్లను తొలగించడం జరుగుతుంది. కావునా ఆ సమయంలో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఏఈ విశ్వప్రసాద్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.





# కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు కేటాయించాలి...

- కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రేణుక శివకుమార్ గౌడ్...

**జమ్మికుంట మార్చి 22(నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పదవులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కోరారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారు పలు విషయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకవెళ్లారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీకి వెన్నంటి ఉండి అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ నామినేటెడ్ పదవులు కానీ పార్టీ పదవులు కానీ ఇవ్వాలని వారు మంత్రి దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. కొంతమంది ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు వారి స్వలాభం,స్వార్థం కోసం ఇతర పార్టీల నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు ఎలాంటి నామినేటెడ్ పదవులు కానీ పార్టీ పదవులు కానీ కేటాయించవద్దని వారు కోరారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీ జెండా మూసి కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి నామినేటెడ్ పదవులు కానీ పార్టీ పదవులు కానీ ఇవ్వాలని వారు మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# ఇద్దరు కానిస్టేబుల్స్ సాంబయ్య, వీరన్న సస్పెండ్

- చట్టం దృష్టిలో అందరూ సమానమే
- జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్

**కేసముద్రం ,మార్చి 22 (నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు కానిస్టేబుల్ సస్పెండ్ అయిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు లోకి వెళితే కేసముద్రం మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో గత వారం రోజుల క్రితం ఇద్దరు కానిస్టేబుళ్లు సాంబయ్య, వీరన్న లు ఇసుక లారీ డ్రైవర్లను బెదిరించి సొమ్ము దోచుకుంటున్న కానిస్టేబుళ్లు మామూలు ఇవ్వాలని డ్రైవర్ను అర్ధ నగ్నంగా అవమానపరిచి చితకబాదారు .ఈ మేరకు వారి జీవన శైలి రోజు మామూలు ఇవ్వాలంటూ లారీ డ్రైవర్లను బెదిరింపులకు గురి చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు 'ఇసుక లారీ డ్రైవర్లను బెదిరించి సొమ్ము దోచుకుంటున్న కానిస్టేబులు' అనే శీర్షికతో ఈ నెల 21 న నినాదం పత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ స్పందించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ శుక్రవారం నాడు సాంబయ్య వీరన్న అను ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఎలాంటి వారి పైన అయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు .పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఇష్టం వచ్చినట్లుగా అలజడి సూచించడం సరైన పద్ధతి కాదని,ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడం జరిగిందని ఒక ప్రకటన ద్వారా జిల్లా ఎస్పీ తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



**పాలేరు మార్చి 22(నినాదం న్యూస్)**
కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈశ్వరమాదారం, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, రాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెరికసింగారం మండల ప్రాథమిక పాఠశాల, జుజ్జులరావుపేట మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, మండల విద్యాధికారి, అధికారులు తదితరులు ఉన్నారు.

# బంజేరుపల్లి తండాలో ఉచిత వైద్య శిబిరం

**ధర్మారం మార్చి 22 (నినాదం న్యూస్):** నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో బంజేరుపల్లి తండా( బి) లో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించారు. తండా బి గ్రామంలో డెంగీ జ్వరం వచ్చిన సందర్భంగా జిల్లా మలేరియా ప్రోగ్రాం ఆఫిసర్ డాక్టర్ రాజమౌళి సూచనల మేరకు డెంగీ జ్వరం వచ్చిన ఇంట్లో మరియు చుట్టు ప్రక్కల 52ఇళ్లలో పైరిత్రమ్ స్ప్రే చేసి, దోమ ఆవాసలైన ఇళ్లలో ఉన్నటువంటి నీటినిల్వలను తొలగించి, కాలి సీసాలను, కొబ్బరి చిప్పలను, టైర్లు, ట్యూబులు తొలగించి ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనిదోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని డాక్టర్ గౌతమ్ ఆరోగ్య విద్య భోధించి, 82మందికి బీపి, షుగర్ క్యాన్సర్, జ్వరాపిడితులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగినది. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడరాం లో కుష్ఠ వ్యాధి డాక్టర్ జయప్రకాశ్ గారు 21 మందికి వైద్య పరీక్షలు చేసి కుష్ఠ వ్యాధి లక్షణాలు గల వారికి మందులు ఇచ్చారు. మరియు చర్మంపై ఏ రకమైన మచ్చలు వున్నా దగ్గలోని ఆరోగ్యకార్యకర్తకు గాని, ఆరోగ్యకేంద్రంలోని డాక్టర్ ని గాని సంప్రదించవలెనని, కుష్ఠ వ్యాధి చికిత్స, మందులు అన్ని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రములలో ఉచితముగా లభించునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ విజయలలిత, హెల్త్ సూపెర్వైజర్ జయ, జీవరాని, మలేరియా నోడల్ పర్సన్ హెల్త్ అసిసస్టెంట్ దామోదర్, ఏ ఎన్ ఎమ్ స్వరూప ఆశా కార్యకర్తలు మరియు జీపి స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి మరియు జీపి శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యార్థిని విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు..**



మండల లోని సాయి మణికంఠ ప్రైవేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై మరియు నీటి పొదుపు వాడుకునే విధానం పై అవగాహన కల్పించారు ఆదివారం రోజు ప్రపంచ క్షేవ్యాధి దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు అలాగే క్షయ వ్యాధి రావడానికి గల కారణాలను, చేవ్యాధి బ్యాక్టీరియా మానవ శరీరంలోకి ఎలా ప్రవేశిస్తుందో విద్యార్థులకు వివరించారు విద్యార్థులను వారి పరిసరాలు ఏ విధంగా ఉంచుకోవాలి పక్క వీధులను కూడా ఏ విధంగా ఉంచాలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక విద్యార్థిని బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలలో డాక్టర్ సుస్మిత తో పాటు పి హెచ్ ఎన్ విజయ లలిత సూపర్వైజర్ జయ మలేరియా నోడల్ పర్సన్ హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, ఏఎన్ఎం జ్యోతి సాయి మణికంఠ కరస్పాండెంట్ జైన రమాదేవి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్, కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి పల్లకి

**మహేశ్వరం, మార్చి 22 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ అనంతరం గురువారం రాత్రి స్వామి వారిని సీతారామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో భజనలతో గ్రామోత్సవం నిర్వహించారు.. ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, మాజీ సర్పంచ్ విఠలయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపిటిసి రంగయ్య, నాయకులు బాలకృష్ణ, లింగం, రమేష్ యాదవ్, రాజు పవన్ కుమార్, రవికుమార్, రమేష్, సాయికుమార్, భజన మండలి సభ్యులు బొప్పిడి సత్తయ్య, నరసింహా, చెన్నయ్య, దైవజనం గౌడ్, రాములు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# కారులో తరలిస్తున్న రూ.10 లక్షలు సీజ్

**మహేశ్వరం, మార్చి 22 (నినాదం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసులు జరుపుతున్న తనిఖీల్లో నోట్ల కట్టలు దొరుకుతున్నాయి. ఓ ఏపీ 11 ఏ ఆర్ 1 6 8 6 గల వాహనంలో తరలిస్తున్న కారు డిక్కి భాగంలో రూ.10 లక్షలను షాఇనాయత్ గంజ్ పోలీసులు సీజ్ చేయగా శుక్రవారం మలక్ పేట్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ముసరంబాగ్ ఆఫీసర్ కాలనీ పార్క్ ఎస్బిఐ వద్ద తనిఖీలు చేపట్టగా పోలీసులు రూ.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఓ కారులో రూ.10 లక్షల నగదు గుర్తించారు. పోలీసులు రూ.10 లక్షలకు సంబంధించిన ఇంజాపూర్ కు చెందిన అశోక్ కుమారుడు బొక్క సాయి చరణ్ (33) వృత్తి రియల్ ఎస్టేట్ పత్రాలను సమర్పించిన కారణంగా రూ. 10 లక్షలు సీజ్ చేసి రిటర్నింగ్ ఆఫీసర్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏఎస్ఐలు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రధాన పార్టీ అభ్యర్థులు ఖరారు.. ప్రచారం షురూ

**-కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న కాకా మనవడు వంశీకృష్ణ**







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 22 ( నినాదం న్యూస్):**
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరో తేలిపోయింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, బీజేపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ ఇంతకు ముందే ఖరారవ్వగా కాంగ్రెస్ అభ్యర్థి గా గడ్డం వంశీకృష్ణ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గురువారం ప్రకటించింది. దీంతో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న ఉత్కంఠ తొలగిపోయింది. కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ఎంపీ సుగుణ కుమారి టికెట్ ఆశించినప్పటికీ అధిష్టానం వంశీకృష్ణ వైపే మొగ్గు చూపింది. మాజీ ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడు ఇచ్చిన హామీ మేరకే అధిష్టానం వంశీకృష్ణకు టికెట్ కట్టబెట్టినట్లు తెలుస్తోంది. మాజీ ఎంపీ సుగుణ కుమారి సుదీర్ఘకాలంగా రాజకీయాలకు దూరంగా ఉండడం ప్రతికూలంగా మారింది. 1996, 1999 ఎన్నికల్లో ఆమె టిడిపి తరపున బరిలో నిలిచి గెలిచారు. సుదీర్ఘకాలం తర్వాత మళ్లీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపిన సుగుణ కుమారికి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ఎమ్మెల్యేల మద్దతు లభించినా టికెట్ విషయంలో నిరాశే ఎదురయింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో ఇక ప్రచారం పై పార్టీలు దృష్టి సారించనున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఇప్పటికే ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని మండలాల్లో పర్యటిస్తూ సమావే శాలు,సమీక్షలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్, ఓదెల,ఎలిగేడు, జూలపల్లి మండలాల్లో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. సింగరేణి కార్మికులు, కుల సంఘాల నాయకులను కలిసి మద్దతు కోరుతున్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి



**మంథని మార్చి 22 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు మంథని లక్ష్మణ్ తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేసి సీట్లు కేటాయించాలని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలను చిన్నచూపు చూడడం సరికాదని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ ఎన్నికలలో సీట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేయాలని పేర్కొన్నారు. మీ ప్రభుత్వ ఏర్పాటులో, తెలంగాణ రాష్ట్ర పోరాటంలో మాదిగల కీలకపాత్ర పోషించిన విషయం మర్చిపోవద్దని పేర్కొన్నారు. మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు తప్పదని అన్నారు. రాష్ట్రంలో 80 లక్షలు, పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో నాలుగు లక్షల మంది మాదిగలున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు కాంగ్రెస్ కు అండగా నిలిచి గెలుపులో కీలక పాత్ర పోషించిన మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. మాదిగలకు టికెట్ ఇవ్వకుంటే త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మంథని మండల అధ్యక్షుడు కర్ణ కృష్ణ , మాదిగ జేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంథని సంపత్, చెన్నూరి అఖిల్, బూడిద హరీష్, చెన్నూరి అశోక్, మంథని ప్రదీప్, రుద్రారపు శివ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా కొప్పుల గెలుపు కోసం పని చేయాలి..!

**గోదావరిఖని మార్చి 22 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రామగుండం నియోజకవర్గం లోని పెద్దపల్లి బిఆర్ఎస్ కొప్పు ల ఈశ్వర్ గెలుపే లక్ష్యం గా రామగుండం నియోజకవర్గం లో బి.ఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా పనిచేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ కోరారు. రామగుండం నియోజకవర్గం లోని 50 డివిజన్ లకు, అంతర్గాం పాలకుర్తి మండలాల 28 గ్రామ??లకు ఇంచార్జ్లను ప్రకటించారు. రామగుండం కార్పోరేషన్ పరిధిలో 1 వ డివిజన్ కు ముదాం శ్రీనివాస్ 2 వ డివిజన్ కు ఎన్వీ రమణ రెడ్డి 3 వ డివిజన్ కుమ్మరి శ్రీనివాస్ 4 వ డివిజన్ కు నడిపెల్లి అభిషేక్ రావు 5 వ డివిజన్ కు కల్వచర్ల కృష్ణ వేణీ 6వ డివిజన్ కు కాల్వ శ్రీనివాస్ 7 వ డివిజన్ కు బస్వరాజ్ గంగరాజు 8 వ డివిజన్ కు అల్లం అయులయ్య 9 వ డివిజన్ కు కవిత సరోజిని 10 వ డివిజన్ కు అడ్డాల గట్టయ్య 11 వ డివిజన్ కు వడ్డెపల్లి శంకర్ 12 వ డివిజన్ కు బోడ్డు రవీందర్ 13వ డివిజన్ కు రాకం వేణు 14 వ డివిజన్ కు మాధవ రావు బయ్యపు ప్రభంజన్ రెడ్డి భక్కయ్య యాదవ్ 15 వ డివిజన్ కు కుమార్ నాయక్ 16 వ డివిజన్ కు మందల కిషన్ రెడ్డి 17 వ డివిజన్ కు మెడి సదానందం 18 వ డివిజన్ కు బాదె అంజలి దేవి 19 వ డివిజన్ కు తాళ్ల రాజయ్య 20 వ డివిజన్ కు కన్నూరి సతీశ్ కుమార్ 21వ డివిజన్ కు బోడ్డుపల్లి శ్రీనివాస్ 22 వ డివిజన్ కు కౌశిక లత హరి 23 వ డివిజన్ కు బుర్ర శంకర్ గౌడ్ 24 వ డివిజన్ కు సమ్మి రెడ్డి 25 వ డివిజన్ కు పున్నం శశికుమార్ 26 వ డివిజన్ కు ఆడప శ్రీనివాస్ 27 వ డివిజన్ కి అచ్చే వేణు 28 వ డివిజన్ కు యాసర్ల తిమ్మెతి 29 వ డివిజన్ కు నూనే శరత్ 30 వ డివిజన్ కు చల్లగయరుగుల మెగిళి 31వ డివిజన్ కు అడ్డాల రామస్వామి 32 వ డివిజన్ కు అయుత శివకుమార్ 33వ డివిజన్ కు బోబ్బలి సతీశ్ 34 వ డివిజన్ కు %ు.జ% రాజు 35 వ డివిజన్ కు పాముకుంట్ల భాస్కర్ 36 వ డివిజన్ కు కరక శ్రీనివాస్ 37 వ డివిజన్ కు పెంట రాజేష్ 38 వ డివిజన్ కు జంగపల్లి సరోజిన 39 వ డివిజన్ కు మేకల కోమురయ్య 40 వ డివిజన్ కు చల్లా రవీందర్ రెడ్డి 41వ డివిజన్ కు గాధం నందు 42 వ డివిజన్ కు పిల్లి రమేష్ తాళ్ల శ్యాం 43వ డివిజన్ కు మేతుకు దేవరాజ్ 44 వ డివిజన్ కు ఇనుముల సత్యం 45 వ డివిజన్ కు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ 46 వ డివిజన్ కు మేరుగు చంద్రమౌళి 47 వ డివిజన్ కు మేకల సమ్మయ్య 48 వ డివిజన్ కు ముప్పిడి సత్యప్రసాద్ 49 వ డివిజన్ కు నూతి తిరుపతి 50 వ డివిజన్ కు శ్రీరామ్మెజు మహేష్ లను నియమించారు.

ఎల్కలపల్లి గ్రామానికి పల్లె శ్రీనివాస్ యాదవ్ గుంటూరు పల్లి గ్రామానికి రాగం శ్రీనివాస్ బసంత్ నగర్కు ముత్యం సంతోష్ గౌడ్ పాలకుర్తి కి విసారపు రమేష్ ఈసాలతక్కళ్లపల్లి కి ఎర్రం స్వామి కొత్తపల్లి శ్రీకాంత్ ఉపసర్పంచ్ రామరావు పల్లె కు మేకల శ్రీనాధ్ పూట్నూర్ కు రావుల సాగర్ జయ్యారం సత్యనారాయణ గుడిపల్లి కొప్పు రాజేశం కుక్కలగూడూర్ గొంద్ర చందర్ వెంనూర్ కొల లత లింగాపూర్ కు ఆర్నపల్లి శ్రీనివాస్ కుందనపల్లి ఆలేటీ గణేష్ రాయదండి ధర్మాజీ కృష్ణ పెద్దంపెట్ కొలిపాక మధుకర్ రెడ్డి టిటిఎస్ అంతర్గాం నూకరాజు విల్లేజ్ అంతర్గాం తుంగపిండి సతీశ్ గోలివాడ కు ధరని రాజేష్ ముర్మూర్ సంకటి సుధాకర్ ఎల్లంపల్లి ఆరుముళ్ల మహేష్ బ్రాహ్మణపల్లి బండారి ప్రవీన్ ఆకెనపల్లి మేరుగు పోశం సోమన్ పల్లి కొల్లూరి సతీశ్ పోట్యాల ఎదులపూరం వెంకటేష్ మద్దిర్యాల సందెల మల్లయ్య చికలయ్య బరుపటి విస్సంపెట ఎగ్లాస్ పూర్ కు రాములులను నియమించారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు బస్సు నడపాలని డిపో మేనేజర్‌కు వినతి



**మంథని మార్చి 22( నినాదం న్యూస్):**
మంథని నుండి శంషాబాద్ ఎయిర్ కోర్టుకు బస్సు సౌకర్యం కల్పించాలని శుక్రవారం మంథని డిపో మేనేజర్ కు జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మంథని నుండి దిల్ సుఖునగర్ ఏసీ బస్సు నడుస్తుందని అదే బస్సు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు నడిపించగలరని వారు కోరారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బస్సు నడిపించినట్లయితే అటు ప్యాసింజర్లు ఇటు డిపోకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వారు అన్నారు. ఎయిర్ పోర్ట్ కు వెళ్ళాలంటే అద్దె వాహనాలలో వెళ్తున్నామని కావున దిల్ సుఖునగర్ బదులుగా ఎయిర్ పోర్ట్ కు బస్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొరగుంట్ల శ్రీనివాస్ పూల రాజయ్య బీసీ సెల్ నాయకులు పార్వతి కిరణ్ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 22( నినాదం న్యూస్):**
ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ శుక్రవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన తండ్రి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ తో కలిసి శ్రీధర్ బాబు వద్దకు వెల్లారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు కు శాలువా సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపికైన వంశీకృష్ణకు శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పుస్తకాలు అందజేత

**రామగిరి మార్చి 22 నినాదం న్యూస్:**



అర్జీ-3, ఓసిపి-2 సి గ్రూప్ కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న శుక్రవారం వైద్య పుస్తకాలు అందజేశారు. ఓసిపి-2లో సి గ్రూప్ లేబర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులకు యూనియన్ ద్వారా మెడికల్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పూర్తిస్థాయిలో సింగరేణి యాజమాన్యం ఉచిత వైద్యం కల్పించాలని ఇప్పటికే కోట్లాది రూపాయలు లాభాలు సాధిస్తున్న సింగరేణిలో వైద్యం అనేది కరువైతుందని, సరైన పరికరాలు లేక పూర్తిస్థాయిలో డాక్టర్లు నియమించక ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు, అదేవిధంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రెండవ రకం పౌరునిగా చూస్తున్న యాజమాన్యం ఈ కార్మికులకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం కల్పించుటలో వైఫల్యం చెందుతుంది కాబట్టి ఈ కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పటికైనా మెరుగైన వైద్యం కల్పించాలని, లేదా ఈఎస్ఐ క్రింద కన్వర్ట్ చేసి ఆ విధంగానైనా కాంట్రాక్ట్ కార్మికులకు తగు న్యాయం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శ్రీనివాస్, ఓదేలు, సది, మొండయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రెగ్నెన్సీ సమయంలో యాక్టివ్ గా ఉండాలి**
**-డాక్టర్లు, ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయా మాలు చేయాలి**



**పెద్దపల్లి, మార్చి 22 (నినాదం న్యూస్):** మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి పౌష్టికాహారం తీసుకుంటూ చురుగ్గా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మనం ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆహారం తీసుకుంటే మన బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారనే అంశాన్ని మహిళలు గుర్తించుకోవాలని కలెక్టర్ అన్నారు. మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలోఆనందంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని , పాలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్డు వంటి పోషక విలువలు గల ఆహారం సమృద్ధిగా తీసుకోవాలని అన్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు చురుగ్గా ఉండాలని ప్రతి రోజు కొంత దూరం నడిచే అలవాటు చేసుకోవాలని, మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ కోరారు. మనం ఆరోగ్యవంతంగా ఉంటూ డాక్టర్లు సూచించే వ్యాయామాలు చేస్తే మనకు ప్రసవం సాధారణంగా సులభంగా పూర్తవుతుందని, మన ఇంట్లో పెద్దమ్మలకు, అమ్మలకు సాధారణ ప్రసవం జరిగిందని, సాధారణ ప్రసవాల వల్ల అనేక లాభాలు ఉంటాయని, సాధారణ ప్రసవాలతో మహిళలు త్వరగా కోలుకుంటారని , బిడ్డల ఆరోగ్యానికి సాధారణ ప్రసవాలు మేలు చేస్తాయని, సిజేరియన్ ఆపరేషన్ల జోలికి వెళ్ళవద్దని కలెక్టర్ తెలిపారు. దేశానికి భవిష్యత్తైన పిల్లలను గర్భిణి మహిళలు మోస్తున్నారని, మీ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్కువ మందికి ఆడపిల్లలు పుట్టాలని తను ఆకాంక్షిస్తున్నానని, మన ఇంట్లో పిల్లలను మగ, ఆడ భేదం లేకుండా సమానంగా చూస్తూ పెంచాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ మహిళలకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనం నిర్వహించారు. అనంతరం పోషణ్ పక్వాడ పక్షం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిచే చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.కృపా బాయి, సి.డి.పి.ఓ. కవిత, అంగన్వాడీ సూపర్వైజర్ లు, టీచర్ లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలి

**-గంజాయి సేవించిన అమ్మిన చట్ట రీత్యా చర్యలు**
**-మంథని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు**




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 22 నినాదం న్యూస్:** ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని మంథని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్.ఐ కట్రాప్ సందీప్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ప్రారంభమైందన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. వాహనాలలో రూ.50 వేలకు మించి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకువెళ్ళ రాదని, నిబంధనలు మేర ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేసి ఐ.టి శాఖ అధికారులకు అప్పగిస్తామని తెలియజేశారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల లో ఏ ఒక్క మతాన్ని గాని, ఏ ఒక్క రాజకీయ పార్టీని గానీ కించపరిచే విధంగా మెసేజులు చేయరాదని అన్నారు. విద్వేషాలు సృష్టించే మెసేజ్ లు గ్రూపులలో పెడితే, అడ్మిన్ తో పాటు మెసేజ్ పంపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు వీడి మద్యం షాపులు నడపరాదని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా,రోడ్ల పై మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించి ఉండి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడితే కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ముఖ్యంగా యువత గంజాయికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గంజాయి సేవించినట్లు, గంజాయి అమ్మినట్లు తెలిస్తే రహస్యంగా సమాచారం అందించి సమాజ అభివృద్ధికి తోడ్పడాల్సిందని కోరారు. గంజాయి అమ్మే వారిని, త్రాగే వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. రౌడీయిజం, గుండాయిజం చేస్తే పీడీ యాక్ట్ అమలు చేస్తామన్నారు. సివిల్ వివాదాలు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు. చట్ట పరిధిలో ఉండే ప్రతిభ పిటిషన్ వరకు పోలీస్ పరంగా న్యాయం అందించాలని కృషి చేస్తామన్నారు. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, ప్రతిరోజు గ్రామలలో సీసీ కెమెరాల నిఘా తీవ్రంగా ఉందన్నారు. అసాంఘిక కార్యక్రమాలు ఎవరి దృష్టికి వస్తే రహస్యంగా ఫోన్ చేసి తెలియజేయాలని, వారి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## మానవత విలువలతో జీవించాలి

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి22( నినాదం న్యూస్):** మానవతా విలువలతో గడపాలనేదే సర్వ మతాలు బోధించే అంశమని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేదల ఆకలి, దాహం విలువ తెలియాలని పవిత్ర రంజాన్ మాసంలో భగవంతుడు ఉపవాసం చేయాలని ఆదేశించారని కలెక్టర్ పేర్కొన్నారు.అన్ని మతాలు విలువలతో కూడిన జీవనం గడపాలనే బోధిస్తాయని చుట్టూ ఉన్న అందరినీ ప్రేమించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ మేరాజ్ మహమూద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 22 నినాదం న్యూస్:** కమాన్పూర్ మండలం గుండారం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగాపూర్ గ్రామానికి చెందిన కాశెట్టి వెంకటేశ్(45) మృతి చెందినట్లు కమాన్పూర్ ఎస్ఐ మామిడాల చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ మామిడాల చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం కాశెట్టి వెంకటేశ్ గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడని, గుండారం గ్రామంలోని తన అమ్మమ్మ వాళ్ళింటికి వెళ్లి వస్తు రంగాపూర్ లోని తన ఇంటికి వెళ్ళడానికి గుండారం వద్ద ఉదయం 01.30 గంటల ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా పెద్దపల్లి నుండి మంథని వైపు వెళ్ళే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిందని తెలిపారు. వెంకటేష్ ఎలక్ట్రిషియన్ పని చేస్తు జీవనం కొనసాగిస్తున్నాడని తెలిపారు. మృతుడి తమ్ముడు కాశెట్టి సతీష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడాల చంద్రశేఖర్ తెలిపారు.

# జెఎన్టియులో ముగిసిన బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లీగ్ పోటీలు

**- సెమి ఫైనల్ కి చేరుకున్న వాగ్దేవి కళాశాల జట్టు**



**రామగిరి మార్చి 22 నినాదం న్యూస్:** గత నాలుగు రోజులుగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో లీగ్ పోటీలు శుక్రవారం ముగిశాయి. చివరి రోజున జరిగిన పోటీల్లో ఆడిన రెండు మ్యాచ్ లోను వరంగల్ కి చెందిన వాగ్దేవి కళాశాల జట్టు గెలిచి సెమీ ఫైనల్ కి చేరుకుంది. శనివారం రోజున మంథని జట్టు కరీంనగర్ కి చెందిన వాగేశ్వరితో, వాగ్దేవి జట్టు హుజురాబాద్ కి చెందిన కిట్స్ కళాశాలతో సెమి ఫైనల్ లో తలపడుతాయి. ఉదయం జరిగిన మొదటి మ్యాచ్ లో వాగ్దేవి జట్టు కరీంనగర్ కి చెందిన శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలపై 32 పరుగుల తేడాతో నెగ్గింది. మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి జట్టు 5 వికెట్లకు 152 పరుగులు చేసింది. కనకం తరుణ్ 36, ఠాకూర్ ఆదిత్యసింగ్ 32, నితిన్ 21 పరుగులు చేయగా ప్రేమ్సాయియాదవ్ 2 వికెట్లు తీశారు. అనంతరం చైతన్య కళాశాల 122 పరుగులే చేసింది. లోకేశ్ కుమార్ 3, రితిన్ 2 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను రితిన్ దక్కించుకున్నాడు. రెండవ మ్యాచ్లో కరీంనగర్ కి చెందిన జ్యోతిష్మతి జట్టు శ్రీచైతన్యపై 7 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీచైతన్య 81 పరుగులు చేసింది. వసంత్ యాదవ్ 20 పరుగులు చేయగా పున్నం సృజన్ శ్రీవాత్సవ 6 వికెట్లు తీసి గెలుపులో కీలక భూమిక పోషించాడు. అనంతరం జ్యోతిష్మతి మూడు వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. రేవంత్రాయ్ 36 పరుగులు చేయగా కొత్త సాయిరామ్ పటేల్ 2 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా సృజన్ శ్రీవాత్సవకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. మూడవ మ్యాచ్ లో వాగ్దేవి జట్టు 6 వికెట్లకు 166 పరుగులు చేసింది. రితిన్ 46, సాయి 26, సోను 24 పరుగులు చేయగా అభిషేక్ 3 వికెట్లు తీశాడు. అనంతరం జ్యోతిష్మతి 138 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలయింది. బాబీ 54 పరుగులు చేయగా రితిన్ 3, కనకం తరుణ్, లోకేశ్ కుమార్ చెరో రెండు వికెట్లు తీశారు. రితిన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికయ్యాడు. సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవ నికి సింగరేణి సంస్థ అర్జీ-2 ఏరియా వర్క్ షాప్ డిజిఎం ఎర్రన్న హాజరయ్యారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు

## పట్టించుకోని అధికారులు



**సిర్పూర్, మార్చి 22(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాలలో మద్యం వ్యాపారుల దోపిడీకి అంతు లేకుండా పోయింది. నిబంధనలు గాలికొదిలి మద్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారు. అందుకు నిదర్శనం చింతల మానేపల్లి, బెజ్జూరు మండలాల్లో మద్యం అధిక ధరలకు అమ్మడం. సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో మద్యం వ్యాపారులు సిండికేట్ కావడంతో మద్యం రేట్లు 20 రూపాయలకు పైగా పెరిగాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరల కంటే ఒక రూపాయి ఎక్కువ అమ్మినా ఆ దుకాణాలను సంబంధిత ఎక్సైజ్ అధికారులు సీజ్ చేయాల్సి ఉండగా, తమకు ఏం తెలవనట్లుగా వ్యవహరించడం అనుమానాలకు దారి తీస్తుంది. మద్యం రేట్ల విషయంలో పలుమార్లు ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. చింతల మానేపెల్లి మండలం గూడెం గ్రామం లోని మద్యం దుకాణం నిర్వాహకులపై గ్రామస్తులు ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ సీఐ జాన్ శామ్యూల్ గూడెం గ్రామస్తుల ముందు స్పీకర్ ఆన్ చేసి మద్యం దుకాణం దారునికి ఫోన్ చేసి 2 లీటర్ మద్యం బాటిల్ రేట్ అడిగితే 300 రూపాయలు అధికంగా చెప్పడం వారి దోపిడీకి నిదర్శనమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పైగా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని మద్యం దుకాణంకు వెళ్లిన వారిని నిర్వాహకులు బెదిరిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు.

# 65 డిప్‌లో పోషణ పక్షోత్సవాలు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 22 (నినాదం న్యూస్):** పోషణ పక్వాడ పక్షోత్సవాలలో భాగంగా 65డిప్ ఏరియా1వ అంగన్వాడి కేంద్రంలో 6నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.పోషణ పక్వాడ కార్యక్రమాలు ఈనెల 9నుండి 23వరకు నిర్విరామంగా కొనసాగుతాయని సూపర్ వైజర్ ప్రభావతి,అంగన్ వాడి టీచర్ కొంక పద్మ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 6నెలలు నిండిన చిన్నారులకు7వ నెల నుండి ఆదనపు ఆహారం తినిపించాలని పలువురు స్థానిక బాలింతలకు సూచించారు.గర్భిణీస్త్రీలు టిటి టీకాలు 2డోసులు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు.అదేవిధంగా బాలింతలు,గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం,జాగ్రత్తలు వివరించినట్లు తెలిపారు.ఆయా మంతెన ధనలక్ష్మి,పలువురు తల్లులు,బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# మైలారంలో రాజరాజేశ్వరి స్వామి

## విగ్రహ ప్రతిష్టాపన



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 22 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం గ్రామ పంచాయతీలో శ్రీ రాజరాజేశ్వర స్వామి శివాలయం విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాం చందర్,టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గట్టు మల్లేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రాజన్న,సీనియర్ నాయకులు మల్లగౌడ్,ఉయ్యాల మల్లిక,గట్టు బానేష్,నగరం మాజీ సర్పంచ్ సింగతి తిరుపతి,పోలవెణ మహేష్ యాదవ్,అజయ్ కుమార్,కొమ్ము శ్రీనివాస్ యాదవ్,తమ్మినేని రాజేష్,బండిపల్లి శ్యామ్ గౌడ్,బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో వాహనాల తనిఖీ

# చేపట్టిన సీఐ వరగంటి రవి



-జమ్మికుంటలో వాహనాల తనిఖీ
చేపట్టిన సీఐ వరగంటి రవి

**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో ని గాంధీ చౌరస్తాలో పట్టణ సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న కారణంగా ప్రతి వాహనదారుడు ఎక్కువ మొత్తంలో నగదు తీసుకువెళ్లకూడదని 50 వేలకు మించి నగదు తీసుకువెళ్తే దానికి సంబంధించిన పత్రాలు చూపించాలని ఆయన తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించిన అన్ని కాగితాలు వాహనదారుడు దగ్గర ఉంచుకోవాలని పోలీసు వారు అడిగినప్పుడు వారికి సహకరించి చూపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు ఉన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

## కొనసాగుతున్న పోషణ పక్షోత్సవాలు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 22 (నినాదం న్యూస్):** 6వ పోషణ పక్షోత్సవాలలో బాగంగా బెల్లంపల్లి మండలంలోని రడగంబాల బస్తీ15వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు గర్భిణీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ ఎల్ జ్యోతి మాట్లాడుతు ఈ నెల 9నుండి 23వరకు పోషణ పక్షోత్సవాలు కొనసాగుతాయని,అదేవిధంగా 3తీములుగా ప్రచారం చేస్తున్నట్లు సూపర్ వైజర్ తెలిపారు.పోషణ బి,పడాయి బి,గిరిజన, సాంప్రదాయ, ప్రాంతీయ,స్థానిక ఆహార పద్ధతులు,పోషకాహారం,గర్భిణీ స్త్రీల ఆరోగ్యం,శిశు,చిన్నపిల్లల ఆహార ఆచారాలను వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లులకి పిల్లలకి పోషణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.అదేవిధంగా 3నుండి 6సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించారు.గర్భిణీ స్త్రీ తన 9నెలల కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం వివరించినట్లు తెలిపారు.తర్వాత చిరుధాన్యాల వాడకం,వాటి పోషకాహారం గురించి తల్లులకు వివరించి తల్లులు,పిల్లలచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడి టీచర్ లు సక్కుబాయి,పి పద్మ, సమ్మక్క పాల్గొన్నారు.

# అర్జీ-3 ఏరియాలో పర్యటించిన జీఎం (సర్వే)



**రామగిరి మార్చి 22 నినాదం న్యూస్:** రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-1, ఓసిపి-2 ఉపరితలగనులను శుక్రవారం కార్పొరేట్ జీఎం (సర్వే) జైనుల్లాబద్దిన్ సందర్శించారు. ప్రాజెక్టులలో నడుస్తున్న పనులను, అలాగే ప్రాజెక్టుల ప్రణాళిక పటాన్ని పరిశీలించారు. మొదటిసారి ఏరియాను సందర్శించినందుకు గాను జిఎం కార్యాలయం నందు సర్వే అధికారులు, ఉద్యోగులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ, కే.రాజేందర్, మేనేజర్ కె.వి.రామారావు, ఏరియా సర్వే అధికారి డి. జనార్ధన రెడ్డి, వివిధ గనుల సర్వే అధికారులు జి.ఎల్. రాజు, డి.యానంది శెట్టి, నారాయణ, మహేందర్, శ్రీనివాస్ లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వాటర్స్

# కేటాయింపు కోసం కౌన్సిలింగ్



**రామగిరి మార్చి 22 నినాదం న్యూస్:** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కొరకు శుక్రవారము నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 32 మంది ఉద్యోగులు హాజరై, 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని అర్జీ-3 ఎస్.ఓ.టు. జిఎం జీ. రఘుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివై.పి.ఎం. గుర్రం శ్రీహరి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ ఎం.రామచంద్రరెడ్డి, ఐ.ఎన్.టి యు.సి. ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తోపాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

# కబడ్డీ వాలీబాల్ బహుమతుల ప్రధానం



**మంథని మార్చి 22 (నినాదం న్యూస్):** నెహ్రూ యువకేంద్రం-కరీంనగర్ జాతీయ యువజన వాలంటీర్ కన్నూరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంథని మండల స్థాయిలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కబడ్డీ,వాలీబాల్ క్రీడలు శుక్రవారం స్థానిక మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటల్లో రాణించిన మొదటి , రెండవ టీం కి బహుమతులు ప్రధానం చేశారు .ఈ స్పోర్ట్స్ మీట్ కి మంథని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ పి ఈ టి రవి న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

# 40వేల విలువైన గంజాయి స్వాధీనం

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 22(నినాదం న్యూస్):** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంచు కాలనికి చెందిన ఆవుల షారుక్ అనే యువకుడు గంజాయి తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా అతని వద్ద 1100గ్రాముల గంజాయి లభ్యమైందని,ఆ యువకుడిని విచారించగా గత కొంతకాలంగా తన సోదరుడు లాడెన్ తో కలిసి ఈ వ్యాపారం కొనసాగిస్తున్నానని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో




మహారాష్ట్రలోని చంద్రపూర్ నుండి గంజాయి తక్కువ ధరకు తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతున్నట్లు తెలిపారు.అదేవిధంగా మారుతి నగర్ కు చెందిన మక్కల గంగాధర్ అనే మరో యువకుడు చెంచు కాలనీ సమీపంలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో మందమరి ఎస్సై రాజశేఖర్ అతని వద్ద 500గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.ఇరువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతు రామగుండం కమిషనర్,మంచిర్యాల డిసిపి ల ఆదేశాల మేరకు గంజాయి అమ్మే వాళ్ళు అదేవిధంగా తాగేవారిపై ఎల్లప్పుడు నిఘా ఉంచుతు,వాళ్లపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్థానిక విద్యాసంస్థల్లో ఎన్డిపిఎస్ చట్టంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులను చైతన్యవంతులను చేసి భవిష్యత్తులో వారు సహచరులు మాదకద్రవ్యాలను వినియోగించకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.సమావేశంలో కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పనిస్థలాల్లో పకడ్బందీ రక్షణ చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 22 (నినాదం న్యూస్):** సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న ప్రేమ కార్మికుల ప్రాణాల మీద లేదని,కార్మికుల రక్షణ గాలికి వదిలేయడం వల్లనే కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని టి ఎన్ టి యు సి నాయకులు ఆరోపించారు.వారం రోజుల వ్యవధిలోనే 2ప్రమాదాలు జరిగాయని,గత 2రోజుల క్రితం ఎస్ ఆర్ పి రన్నింగ్ లైన్ లో గాయపడిన సత్యనారాయణ ను శుక్రవారం వారు ఆసుపత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులు కుటుంబ సభ్యులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతు వరుస ప్రమాదాలు



జరగకుండా డిజిఎంఎస్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం మార్చి నెల ముగుస్తున్న సందర్భంగా మేనేజ్మెంట్ పూర్తిగా ప్రొడక్షన్ పై టార్గెట్ మీద శ్రద్ధ చూపడంతో సేఫ్టీ ని నిర్లక్ష్యం చేస్తుండడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.బెల్లంపల్లి,గోదావరిఖని రీజియన్ లలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాలు యజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.అతనికి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని,ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాలని,బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, కార్మికుల ఓట్లతో గెలిచిన యూనియన్లు సింగరేణి యాజమాన్యం సేఫ్టీ కమిటీలు సరిగ్గా పని చేయకపోవడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని,ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా సింగరేణి సి అండ్ ఎండి రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు టి మణిరాం సింగ్,గద్దెల నారాయణ,భూపతి, ఎండి పాషా,ఎన్ వెంకటస్వామి,డి చంద్రమౌళి,ఓ జీ వ[illegible], ఎం రాజయ్య,ముల్లయ్య,ఎండి హసన్,కొత్తూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాద్ సబ్ రిజిస్టర్‌ను రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

**డోర్నకల్ మార్చ్ 22(నినాదం న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా భూమి రిజిస్ట్రేషన్ విషయంలో మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ తస్లీమా లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ముందస్తు సమాచారంతో సాయంత్రం వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఇన్‌స్పెక్టర్లు శ్యాంసుందర్, రాజు,సునిల్ తో కలిసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. దాట్ల గ్రామానికి చెందిన గుండెగాని హరీష్ అనే వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా వెంకట్,సబ్ రిజిస్ట్రార్ తస్లీమాను పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య మీడియాకు తెలిపారు.ప్రస్తుతం ఇద్దరిని అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు.శనివారం ఉదయం వరంగల్‌లోని ఏసీబీ కోర్టులో



ప్రోడ్యూస్ చేయనున్నట్లు తెలిపారు.

**అసలు ఏం జరిగిందంటే...**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గునిగంటి హరీష్ కొద్దిరోజుల క్రితం దంతాలపల్లిలో 128గుంటల భూమిని కొనుగోలు చేశాడు. ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు మహబూబాబాద్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లిన ఆయనకు నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు కంటే అదనంగా డబ్బులు డిమాండ్ చేశారు.ఈ విషయంపై సబ్ రిజిస్ట్రార్ తస్లీమాను కలిసినా.. అదే రీతిలో మాట్లాడుతూ కార్యాలయ ఉద్యోగి వెంకట్‌ను కలవాలని సూచించారు. వెంకట్‌ను హరీష్ కలవగా నిబంధనల ప్రకారం స్క్వేర్ యార్డుకు రూ.105లు ఉండగా, 200లు అదనంగా చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని వెల్లడించాడు. లంచం ఇవ్వడం ఇష్టంలేని హరీష్ వరంగల్‌లోని ఏసీబీ డీఎస్పీ కార్యాలయంలో అధికారులను ఆశ్రయించాడు. ముగిసిన ముసలమ్మ మహా జాతర అధికారుల సూచనలతో మళ్లీ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి వెంకట్‌ను కలిసి స్క్వేర్ యార్డుకు రూ.150 వరకు చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా శుక్రవారం సాయంత్రం అమౌంట్‌ను ముట్టజెప్పేందుకని రూ.19200 తీసుకుని వెంకట్, తస్లీమా వద్దకు వెళ్లాడు.హరీష్ నుంచి డబ్బులు తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా,ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకట్‌లను రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య బృందం వలపన్ని పట్టుకుంది.ఈ సంఘటనలో 19200 స్వాధీనం చేసుకున్నారు. అలాగే కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులకు రూ.1,72,000 లెక్కతేలని అమౌంట్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పారా మిలటరి దళాల ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొమరం భీమ్ చౌక్ లో ఎస్పీ సురేష్ కుమార్ జెండా ఊపి కవాతును ప్రారంభించారు. ఈ కవాతు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్, పొట్టి శ్రీరాములు చౌక్, మార్కెట్ గుండా కొనసాగింది. అనంతరం పార మిలటరీ దళాల కోసం ఏర్పాటుచేసిన సదుపాయాలను వారికి ఎన్నికలలో ప్రవర్తించాల్సిన తీరుపై తగు సూచనలు చేశారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు.ఎవరైనా చట్టా విరుద్ధంగా ప్రవర్తించిన గొడవలు సృష్టించడానికి ప్రయత్నించిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని అన్నారు.గ్రామాల్లోని ప్రజలంతా లోక్సభ ఎన్నికలను ప్రశాంతంగా కొనసాగేలా, సామరస్యంగా ఉండాలని అన్నారు ఎన్నికల అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, సిఐలు చిట్టిబాబు సతీష్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో ధన్విక జన్మదిన వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 22 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో దేవాపూర్ కి చెందిన శ్రీమతి శ్రీ గొట్ల సౌజన్య-సంజీవ్ గార్ల పుత్రిక ధన్విక మొదటి పుట్టినరోజు పురస్కరించుకొని బెల్లంపల్లి రాంజీ గోండు విద్యార్థులకు,అమ్మ అనాధ ఆశ్రయం పిల్లలతో కలిసి కేక్ కట్ చేయించి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం దేవాపూర్ కి చెందిన సంజీవ్ మాట్లాడుతు తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో తన కూతురు జన్మదిన వేడుకలు ఘనంగా ఇలాంటి చోట్ల నిర్వహించినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఇలాగే ప్రతి ఒక్కరు తమ తమ జన్మదిన వేడుకలు,ఇతర శుభకార్యాలు ప్రతి ఒక్కరూ ఇలాంటి స్థలాల్లో జరుపుకున్నట్లయితే అక్కడి పిల్లలు కూడా సంతోషంగా గడుపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్ల ఎల్లయ్య,లింగయ్య,సతీష్,అఖిల,కసాడి చంద్రయ్య,కత్తుల సమ్మయ్య,కసాడి రమేష్,కసాడి అరవింద్ పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

**కోదాడ,మర్చి 22(నినాదం న్యూస్):** వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ఆర్డీవో సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కోదాడ ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో త్రాగునీటి ఎద్దడి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా... తాగునీటి సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. . పైప్ లైన్ లీకేజీ లు ఏర్పడితే వెంటనే స్పందించి వాటిని మరమ్మతులు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు గ్రామాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.నెలలో మూడు సార్లు తాగెనీటి ట్యాంకులను శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. శుభ్రపరిచిన తేదీని ట్యాంక్ ఫిల్లర్‌పై రాయడంతో పాటు రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. తాగునీటి ట్యాంక్ పరిసరాలలో వ్యర్థాలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.